


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 17-09-2023 సంపుటి : 06 | సంచిక : 19 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## ఆధారాలతో అడ్డంగా దొరికినా.. నిస్సిగ్గుగా బాబుకు సపోర్టు చేస్తారు: సీఎం జగన్



తూర్పుగోదావరి: చంద్రబాబు కాపులను అడుగడుగునా మోసం చేశారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా బాబు మోసం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు గతంలో 10 శాతం కూడా హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో కాపుల సంక్షేమానికి రూ. 39,247కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఎక్కువగా చేశామన్నారు. గత ప్రభుత్వం ఈ కార్యక్రమాలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం జగన్ తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో లబ్ధిదారులకు 'వైఎస్సార్ కాపు నేస్తం' నాలుగో విడత ఆర్థిక సాయాన్ని అందిచే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఇటీవలే అవినీతి కేసులో ఆధారాలతో సహా చంద్రబాబు అరెస్టయ్యారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. ఇన్ని అక్రమాలు, దోపిడీలు చేసిన బాబును రక్షించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిస్సిగ్గుగా కొందరు చంద్రబాబుకు సపోర్టు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టం ఎవరికైనా ఒక్కటేనని అన్నారు. 45 ఏళ్లుగా దోపిడీని చంద్రబాబు రాజకీయంగా మార్చుకున్నారని సీఎం జగన్ విమర్శించారు. తెలంగాణ ఎన్నికల్లో నల్లధనం ఇస్తూ బాబు అడ్డంగా దొరికిపోయారని తెలిపారు. కేసులో ఆడియో టేపుల్లో బ్లాక్‌మనీ పంచుతూ పట్టుబడ్డారని ప్రస్తావించారు. ఆ ఆడియో బాబుదే అని ఫోరెన్సిక్ కూడా నిర్ధారించిందని.. కానీ బాబు మాత్రం అది తనది కాదని బుకాయించారని గుర్తుచేశారు. తానేం తప్పు చేయలేదని చంద్రబాబు చెప్పుకొచ్చారని అన్నారు.'ఫేక్ అగ్రిమెంట్‌తో లేని కంపెనీని ఉన్నట్లుగా సృష్టించి బాబు స్కాం చేశారు. ఒత్తిడి తీసుకొచ్చి సంతకాలు పెట్టి నిధులు దోచేశారు. స్కిల్ స్కాం సూత్రధారి, పాత్రధారి చంద్రబాబే అని సీఐడీ నిర్ధారించింది. డబ్బును డొల్ల కెంపీలకు ఎలా మళ్లించారన్నది ఈడీనే బయటపెట్టింది. చంద్రబాబు పీఏ చాటింగ్‌లను ఐటీశాఖ బయటపెట్టింది. ఫేక్ అగ్రిమెంట్ దొంగలను ఇప్పటికే అరెస్ట్ చేసింది. సాక్ష్యాలు, ఆధారాలు చూసిన తర్వాత కోర్టు బాబును రిమాండ్‌కు పంపింది. ఇంత అడ్డగోలుగా దొరికిపోయినా కూడా ప్రశ్నిస్తా, ప్రశ్నిస్తా అని బాబు అంటున్నారు. ఈడీ అరెస్ట్ చేసినా, ఐటీ నోటీసులిచ్చినా ఇంకా బుకాయిస్తున్నారు. కోర్టు రిమాండ్‌కు పంపితే ప్రశ్నిస్తా, ప్రశ్నిస్తా అన్న పవన్ ప్రశ్నించడు. ఎల్లో మీడియా నిజాలను చూపించదు, వినిపించదు. చంద్రబాబు అవినీతిపై మాట్లాడదు. వాటాలు పంచుతాడు కాబట్టే వీరెవ్వరూ ప్రశ్నించారు. లంచాలు తీసుకుంటే తప్పేంటని చెత్తపలుకులు రాసేది ఒకడు, ములాఖత్‌లో మిలాఖత్ చేసుకొని పొత్తు పెట్టుకునేది ఇంకొకడు. చంద్రబాబు నడిపిన కథలో ఆయన్ను కాకుండా ఇంకా ఎవరిని అరెస్ట్ చేయాలి?. 371 కోట్ల రూపాయల జనం సొమ్ము ఎక్కడికిపోయింది. ఎవరి జేబుల్లోకి ఈ సొమ్మంతా పోయింది. ప్రజలంతా ఆలోచన చేయాలి. మీ బిడ్డ హయాంలో మీకు మంచి జరిగిందా లేదా చూడండి' అని సీఎం జగన్ నిడదవోలు సభలో వ్యాఖ్యానించారు.

## 19న కర్నూలుకు జగన్



కర్నూలు, సెప్టెంబర్ 16 ,సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సెప్టెంబర్ 19వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో పోలీస్ గెస్ట్ హౌస్‌లో సమావేశమై సమీక్ష చేశారు. 77 చెరువులకు కృష్ణా జలాలు అందించే 'హంద్రీనీవా' సుజల స్రవంతి ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు చెప్పారు. అనంతరం డోన్ పట్టణంలో నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగిస్తారని అన్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయాలని ఆదేశించారు. కర్నూలు జిల్లాలో సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం ద్వారా 80 వేల ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు అందించనున్నట్లు చెప్పారు. అనంతరం పత్తికొండ నియోజకవర్గం కృష్ణగిరి మండలం లక్కసాగరం గ్రామం, ఆలంకొండ వద్ద హంద్రీనీవా కాలువపై నిర్మించిన పంపింగ్ స్టేషన్ ప్రాంతాన్ని మంత్రి పరిశీలించనున్నారు. డోన్ నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను తనిఖీ చేయనున్నారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు మంత్రి బుగ్గన భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన మోహనరెడ్డి ఈనెల 19న డోన్ రానున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. డోన్ నంద్యాల జిల్లా పరిధిలోకి వస్తుంది. ఈ నేపథ్యంలో ఎటువంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన అధికారులను ఆదేశించారు. మూడు రోజుల క్రితం అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రొటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగా చేపట్టి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ వేదిక వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి సూచించారు. హెలిప్యాడ్ ల్యాండ్ అయ్యే ప్రదేశంలో ప్రొటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి దుమ్ము లేవకుండా వాటరింగ్ పెద్దఎత్తున చేయాలని ఆర్అండ్‌బీ, అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. గ్రీన్ రూమ్, సభా వేదిక, విజిటర్స్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలలో కల్తీ లేకుండా జాగ్రత్తగా చెక్ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సభా వేదిక ప్రాంతంలో ప్రాపర్‌గా త్రాగునీటి వసతి, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని డోన్ మున్సిపల్ కమిషనర్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ రఘువీర్‌రెడ్డి భద్రతా ఏర్పాట్ల గురించి వివరించారు.

## చంద్రబాబుకు మద్దతుగా నారా భువనేశ్వరి, బ్రాహ్మణి కొవ్వొత్తుల ర్యాలీ



రాజమహేంద్రవరం: తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి రాజమహేంద్రవరంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. స్థానిక మహిళలు, తెదేపా కార్యకర్తలతో కలిసి తిలక్ రోడ్డులోని సాయి బాబా ఆలయం దగ్గర నుంచి శ్యామలానగర్ రామాలయం జంక్షన్ వరకూ ఈ ర్యాలీ చేపట్టారు. కొవ్వొత్తుల ర్యాలీకి వివిధ మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించి భారీగా తరలివచ్చారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, తెదేపా నేతలు ర్యాలీలో పాల్గొన్నారు. 'బాబుతో నేను' ప్లకార్డులు ప్రదర్శించారు.

## 2 లక్షల మంది వీక్షించేలా తిరుమల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు



తిరుపతి: తిరుమల శ్రీవారి వార్షిక బ్రహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు టీడీడీ ఈవోఇఏవీ ధర్మారెడ్డి సాక్షికి తెలిపారు. రెండు లక్షల మంది భక్తులు వీక్షించేలా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేసినట్లు చెప్పారాయన. సామాన్య భక్తులకే ప్రాధాన్యం ఇచ్చేలా.. బ్రహ్మోత్స వాలను వేడుకగా జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని సాక్షితో అన్నారాయన. బ్రహ్మో త్సవాలు జరిగే 9 రోజులు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు తెలిపారాయన. ఆన్‌లైన్‌లో 1.30 లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లతో పాటు సర్వదర్శనం భక్తులకు 24 వేల ఉచిత దర్శన టికెట్లు టీటీడీ అందించనుందని తెలిపారాయన. అలాగే.. నడకదారిలో ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో బ్రేక్ దర్శనాలకు, సిఫారసు లేఖలను అనుమతించబోమని ఇప్పటికే టీటీడీ స్పష్టం చేసిన విషయాన్ని ప్రస్తావించారాయన. ఇప్పటికే మాడ వీధుల్లో రంగవల్లులను టీటీడీ తీర్చిదిద్దామని.. గ్యాలరీల్లో ఉండే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. తిరుమలలో సెప్టెంబర్ 18 నుంచి 26వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 17న రాత్రి 7 నుంచి 8 గంటల వరకు వైఖానస ఆగమ శాస్త్రాన్ని అనుసరించి అంకురార్పణం జరగనుంది. ఇందులో భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన శ్రీవిష్వక్సేనుల వారు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అనంతరం ఆలయంలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటి వాటికి మొలకలొచ్చేవరకు నీరు పోస్తారు. ఆ తరువాత రంగనాయకుల మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు. 18వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. సాయంత్రం 6.15 నుండి 6.30 గంటల మధ్య మీన లగ్నంలో శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. వాహన సేవల వివరాలివీ..18న రాత్రి 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు 7 తలల స్వర్ణ శేషవాహనంపై (పెద్ద శేషవాహనం) మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహిస్తారు.

## 2024 ఎన్నికల్లో తిక్కరెడ్డిని ఓడించ కుంటే రాజకీయ సన్యాసం

- జగనన్న ప్రజా సంక్షేమానికి పెద్దపీట
- చంద్రబాబు మోసపూరిత రాజకీయాలు చేయడంలో దిట్ట
- ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి






కోసిగి,సెప్టెంబర్ 16 (విభారె న్యూస్) :2024 లో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగనున్న ఎన్నికల్లో తిక్కరెడ్డిని ముచ్చటగా మూడవ సారి ఓడించ కుంటే తను రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రాలయం నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మరోసారి తిక్కరెడ్డిని ఉద్దేశించి సవాల్ విసిరారు. శనివారం నాడు మండల కేంద్రంలోని కోసిగి ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నూతనంగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్యే కు బోకే అందజేసి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అబద్ధాల చెప్పి మోసపురితమైన రాజకీయాలు చేయడంలో దిట్ట అని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి. జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే చేసి చూపించే వ్యక్తని రాష్ట్రంలో ప్రజా సంక్షేమంకు పెద్ద పీట వేశారని అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ద్యేయంగా పని చేస్తున్నారన్నారు. చంద్రబాబు అరెస్టు పట్ల నిజంగా జగన్ మోహన్ రెడ్డి కక్ష సాధించాలనుకుని ఉంటే అధికారంలోకి వచ్చిన ఏడాది కే చేసి ఉండేవారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లి తప్పు చేయలేదని నిరూపించుకుంటే చాలన్నారు. చంద్రబాబు అరెస్ట్ పట్ల సోంత కుమారుడు నారా లోకేష్ కంటే దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ కే ఎక్కువ భాద వుందన్నారు. మెనిఫేస్టో లో పొందు పరిచిన హామిలను అమలు చేస్తు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు .ప్రతి గ్రామంలో గ్రామ వార్డు సచివాలయం ఏర్పాటు చేసి మీకు అవసరమైన సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.. టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ తిక్కారెడ్డి 2014 నుంచి 2019 వరకు నేను ఎమ్మెల్యే గా ఉన్నా అధికారం అనుభవించి నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశావని ప్రశ్నించారు. మేము ప్రజలకు అన్ని విధాలా అండగా ఉన్నాము కాబట్టే నియోజకవర్గ ప్రజలు మూడు సార్లు మాకే పట్టం కట్టారన్నారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నేరుగా ఇంటి వద్ద కే సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుంది. భీమా కుటుంబం అంటే ప్రజల కుటుంబమని ప్రజా సేవా మా లక్ష్యం అన్నారు. తిక్కరెడ్డి పై పోటీకి ఎప్పుడైనా రెడీగా ఉన్నామని ఢీ అంటే ఢీ అంటమన్నారు. ప్రజల ఆశీస్సులు ఉన్నత వరకు తమ ని ఓడించడం తిక్కరెడ్డి తరం కాదని అన్నారు. అంతే కాకుండా ముఖ్యంగా పెన్షన్ పొందే లబ్దిదారులు పెన్షన్ మంజూరు సమయంలో కానీ తర్వాత కానీ ఎవ్వరైన డబ్బులు అడిగితే మా దృష్టికి తీసుకుని వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కూడా అవినీతి కి తావు లేకుండా సేవలందించాలని సూచించారు. అనంతరం అర్హులైన వారికి పెన్షన్ ల పంపిణీ చేశారు. ఇందులో ఎంపిపి లవకుశ ఈరన్న , జెడ్పీటీసీ పవిత్ర పాటిల్, సర్పంచ్ అయ్యమ్మ, ఆర్లబండ సొసైటీ అధ్యక్షుడు నాడిగేని నరసిములు, ,వైసీపీ నాయకులు బెట్టప్ప గౌడ్, ఆదినారాయణ శెట్టి , జగదీష్ స్వామి, మణిక్యరాజు, హోలాగుండా కోసిగయ్య, నరసన్న, నరసిములు, పెద్ద ఎత్తున గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## నేడే వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్. అంగన్ వాడీ కేంద్రం ప్రారంబోత్సవమునకు వై. బాలనాగి రెడ్డి



పెద్దకడబూరు 16:౧( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలము ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ కల్లుకుంట గ్రామములో గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమము కింద పైప్ లైన్, ముచ్చిగిరి గ్రామము నందు అంగన్వాడీ కేంద్రము - 2,ఓ.యచ్.యస్.ఆర్. ట్యాంక్ మరియు నౌలేకల్ గ్రామము నందు వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ప్రారంబోత్సవమునకు శ్రీ వై. బాలనాగి రెడ్డి. శాసన సభ్యులు, మంత్రాలయం నియోజక వర్గం వారు విచ్చేయుచున్నారు. కావున ఈ కార్య క్రమమునకు మండల అధ్యక్షులు, ఉప అధ్యక్షులు, జెడ్పిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, కో ఆప్టెడ్ సభ్యులు, మండల ప్రజా ప్రతినిదులు, సింగల్ విండో అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు, సంబందిత పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు పత్రిక వేలేకరులందరూ తప్పకుండ హాజరు కావాలసినదిగా కోరడమైనది.

# కొడాలి నానిపై ఎవరు...

విజయవాడ, సెప్టెంబర్ 16, టీడీపీ, జనసేన పొత్తుపై అధికారిక ప్రకటన వెలువడటంతో ఇప్పుడు గుడివాడ హాట్ టాపిక్ గా మారింది. గుడివాడలో టీడీపీ పోటీ చేస్తుందా? లేక జనసేన పోటీ చేయనుందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. మాజీ మంత్రి కొడాలి నానిని ఢీకొట్టాలంటే సరైన అభ్యర్థిని నిలబడితే ఈసారి గెలుపు ఖాయమన్న విశ్వాసం తెలుగు తమ్ముళ్లలో కనపడుతుంది. ఈ నేపథ్యంలోనే గుడివాడ నుంచి టీడీపీ బరిలోకి దిగి కొడాలిని ఓడించాలన్న కసి తెలుగుదేశం పార్టీలో కనపడుతుంది. ఆ దిశగా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబుకు, ఆ పార్టీ నేతలకు కొరకరాని కొయ్యగా మారాడు మాజీ మంత్రి.. గుడివాడ వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని. చంద్రబాబు అన్నా.. లోకేష్ అన్నా.. తెలుగుదేశం శ్రేణులు అన్నా విమర్శించేందుకు ఎప్పుడు కొడాలి నాని ముందు ఉంటాడు. వైసిపి వాళ్ళు చంద్రబాబు, లోకేష్ పై ఎన్ని విమర్శలు చేసినా కొడాలి నాని విసిరే ఆ పంచులు చాలా ఘాటుగా ఉంటాయి. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం అధికారంలోకి రావాలని లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు ఎలా ? కోరుకుంటున్నారో అలాగే గుడివాడలో కొడాలి నాని ఓడిపోవాలని అంతే బలంగా కోరుకుంటున్నారు. గత 10 సంవత్సరాలుగా కొడాలి నాని గుడివాడలో వైసీపీ నుంచి పాతుకుపోయి ఉన్నారు. గత రెండు ఎన్నికలలోను వైసీపీ నుంచి వరుసగా ఘనవిజయాలు సాధిస్తూ వస్తున్నారు. ఇక ఇప్పుడు అధికార పార్టీ నేతగా ఉండడంతో నానికి ఎదురు లేకుండా పోయింది. ఒక్కోసారి మరీ ఘాటుగా విమర్శలు చేస్తూ విమర్శలకు గురవుతున్నా నాని తన తీరు మాత్రం మార్చుకోవటం లేదు. ఇది ఇలా ఉంటే వచ్చే ఎన్నికల్లో నానిని ఓడించడానికి చంద్రబాబు జగన్ గత ఎన్నికల్లో వేసిన స్ట్రాటజీతో అడుగులు వేస్తున్నారు. జగన్ గత ఎన్నికలలో చాలా నియోజకవర్గాలలో రెండు కులాల ఈక్వేషన్ పాటించారు. అంటే భర్త ఒక కులం అయితే.. భార్య మరొక కులం ఉన్న వారికే సీట్లు ఇచ్చారు. శింగనమల - చిలకలూరిపేట - తాడికొండ - కళ్యాణదుర్గంలో ఇదే స్ట్రాటజీ అమలు చేశారు. ఇప్పుడు హిందూపురంలో కూడా ఇదే ఈక్వేషన్‌తో బాలయ్యను ఓడించాలని చూస్తున్నారు. ఇక ఇప్పుడు గుడివాడలో చంద్రబాబు కూడా సేమ్ జగన్ స్ట్రాటజీతోనే అడుగులు వేస్తున్నట్టు తెలుస్తుంది. కమ్మ - ఎస్.సి? గుడివాడలో కమ్మ సామాజిక వర్గం అధిపత్యం ముందు నుంచి ఎక్కువ. అందుకే కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఎన్నారై వెనిగండ్ల రాముకు సీటు ఖరారు చేసినట్టు తెలుస్తోంది.

గత రెండు రోజులుగా జరిగిన చర్చలలో రాము అయితేనే నానిని ఓడిస్తారని పలు రకాల నివేదికలు చూసిన చంద్రబాబు చివరకు రాము అభ్యర్థిత్వం ఖరారు చేసినట్టు సమాచారం. రాము భార్య మాల సామాజిక వర్గానికి చెందినవారు. ఆమె గత ఏడాదికాలంగా అక్కడ క్రిస్టియన్ కమ్యూనిటీలో రకరకాల కార్యక్రమాలతో చొచ్చుకుపోతున్నారు. కాపులు కూడా? ఇటు రాము కూడా సేవా కార్యక్రమాలతో పార్టీ కేడర్ కు బాగా దగ్గరయ్యారు. ఇటు సామాజికపరంగా బలమైన వ్యక్తి కావడంతో పాటు ఆర్థిక, అంగబలాల్లోనూ రాము బలంగా ఉండడంతో రాముకి సీటు ఇవ్వాలని చంద్రబాబు కూడా నిర్ణయించుకున్నట్టు తెలుస్తుంది. ఇప్పుడు జనసేన కూడా తమతో కలసి రావడంతో కాపు సామాజికవర్గం ఓట్లు కూడా కలసి వస్తాయని అంచనాలో ఉన్నారు. అందుకే అక్కడ పార్టీ కోసం ఎంతో త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుకు పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రత్యామ్నాయం చూపాలని కూడా స్థానిక నేతలు కోరగా అందుకు బాబు ఒప్పుకున్నట్టు తెలుస్తోంది

## బద్వేల్ లో వినాయక చవితి వేడుకలకు సిద్ధమైన మండపాలు

<u>గతంలో కంటే ఈసారి ఘనంగా స్వామివారి ఉత్సవాలు</u>

<u>బద్వేల్ పట్టణంలోనే పలు మండపాలు</u>

<u>పోటా పోటీగా నిర్వాహకులు</u>

బద్వేలు ,సోమవారం జరిగే వినాయక చవితి వేడుకలకు బద్వేల్ లో మండపాలు సిద్ధమవుతున్నాయి పండుగనాటికి పూర్తి స్థాయిలో మండపాలు నిర్మిస్తారు ప్రతి వినాయక చవితి పండుగకు బద్వేలు పట్టణంలోనే పలు మండపాలు వెలుస్తాయి ఈసారి కూడా అదే స్థాయిలో మండపాలు ఏర్పాటు చేస్తున్నారు ప్రతి వినాయక స్వామి మండపంలో భారీ విగ్రహాలు ఏర్పాటు చేస్తారు బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో వినాయక స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి ఇందుకోసం నిర్వాహకులు వేలు లక్షరాల రూపాయలు ఖర్చు చేస్తున్నారు బద్వేల్ లో గత కొంతకాలంగా వినాయక స్వామి విగ్రహాలు తయారు చేస్తున్నారు దాదాపు అన్ని సిద్ధమయ్యాయి ఏడు మండలాల్లో ప్రతి గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఎంతో ఘనంగా జరుపుతారు చాలా సంవత్సరాలుగా ఆనవాయితీ వస్తుంది ఇప్పుడు కూడా అదే పద్ధతిలో వినాయక స్వామి ఉత్సవాలు జరప బోతున్నారు

## బ్యాటరీలపై దొంగల చూపు

ఏలూరు ,ఏలూరు నగరంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన దొంగలు, ఇంటి ముందు ఉంచిన ఇన్వర్టర్, వాహన బ్యాటరీలను ఎత్తుకుపోయారు. దొంగతనం దృశ్యాలు సి సి ఫుటేజ్ లో రికార్డ్ అయ్యాయి. ఏలూరులో వాహనాలలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. పగటి పూట రెక్కి చేసి, రాత్రి వేళల్లో వాహనాల్లో బ్యాటరీలను చోరీలకుపాల్పడు తున్నారు. ఇళ్ల దగ్గర విలువైన బ్యాటరీలను తెల్లవారే సరికి వాహనాల్లో పోతుండడంతో యజమానులు లబోదిబో అంటున్నారు. చేసేది ఏమీలేక అప్పులు చేసి మరో బ్యాటరీలను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఏలూరు పోలీసులు బ్యాటరీ దొంగలపై దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు.

## దుర్మార్గ పాలనకు తగిన బుద్ధి ప్రజలే చెబుతారు

**తెదేపా సీనియర్ నాయకులు ఉలిగయ్య ముత్తిరెడ్డి**

కౌతాళం ,దుర్మార్గపు పాలనకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అక్రమ అరెస్టుకు నిరాశిస్తూ నీ వెంట మేము నీకోసం మేము అంటూ నాలుగవ రోజు రిలే నిరాహార దీక్షలు తెదేపా సీనియర్ నాయకులు ఉలిగాయ్య,ముత్తు రెడ్డి, రామిరెడ్డి, చేపట్టారు. శనివారం హాల్వి గ్రామంలో నిరాహార దీక్షలో వారు మాట్లాడుతూస్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడి వెంటనే విడుదల చేయ్యలని ఆంధ్ర రాష్ట్రం మొత్తం అండగా ఉందని, మీరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన జయించి మరల 2024 లో అధికారం చేపట్టి మీరు చేసిన అరచక, అక్రమ ,అన్యాయాలను తిప్పికొట్టాడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రతి గ్రామానికి వెళ్ళి సామాన్య ప్రజలకు వివరిస్తాము అని తెలియజేశరు. మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు ఉలిగయ్య ముత్తు రెడ్డి మరియు రామిరెడ్డి ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు సురేశ్ నాయుడు, సతీశ్ నాయుడు, లాక్కే గోవిందు, గోట్టయ్య,చిన్న సిద్ధప్ప,హాల్వి సిద్ధప్ప, రామలింగన్న,కురువ వీరేష్,నగేశ్,హనుమంతు, రామన్ గౌడ్,మల్లప్పగౌడ్,దర్గా మౌల,కిచిడి చన్నప్ప,సన్నప్ప, మూకన్న మరలి,మహాదేవ మరియు తెలుగు యువత నర్సిరెడ్డి ముకాన్న, విజయ, రమంజీ ,రోహిత్ చూడి,సోము లింగేష్

# సీట్ల పంచాయితీ అంత ఈజీ కాదు

విజయవాడ, సెప్టెంబర్ 16, నసేన అధినేత పవన్ కల్యాణ్ దూకుడు పెంచారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలతో ఏపీ రాజకీయాలు మారిపోయాయి. మొన్నటి వరకు ఎటూ తేల్చుకోలేని పవన్ కల్యాణ్...సెంట్రల్ జైలులో చంద్రబాబును కలిసిన తర్వాత వ్యూహాన్ని మార్చేశారు. బీజేపీతో పొత్తులో ఉన్నప్పటికీ...తెలుగుదేశం పార్టీతో కలిసి బరిలోకి దిగుతామని స్పష్టం చేశారు. పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేసిన తర్వాత...జనసేనాని శనివారం పార్టీ నేతలతో విస్తృత స్థాయి నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పొత్తులతో భాగంగా పోటీ చేయాల్సిన అసెంబ్లీ సీట్లు, ఏయే నియోజకవర్గాల అన్న అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు పవన్ కల్యాణ్ పలు సూచనలు, సలహాలు చేయనున్నారు. రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో పాటు పొలిట్ బ్యూరో సభ్యులు, పీఏసీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు జిల్లాల అధ్యక్షులు పాల్గొంటారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి, కార్యకర్తలపై అక్రమ కేసులు, కౌలు రైతు భరోసా యాత్ర వంటి అంశాలపైనా క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం 4న మంగళగిరిలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్నారు. టీడీపీతో కలిసే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించిన పవన్ కళ్యాణ్.. ఉమ్మడి కార్యచరణపై జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయబోతున్నారు. టీడీపీ, వైసీపీ జాయింట్ యాక్షన్ కమిటీలో ఎవరెవరు ఉండబోతున్నారనే దానిపైనా ఈ సమావేశంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. టీడీపీ, జనసేన పొత్తు ఖరారు అవడంతో...ఎన్ని సీట్లు డిమాండ్ చేయాలి ? ఎవరెవరు ఎక్కడెక్క పోటీ చేయాలి వంటి అంశాలపై పార్టీ నేతల అభిప్రాయాలను తెలుసుకోనున్నారు. ఇప్పటికే 20 నుండి 25 లోపు ఎమ్మెల్యే సీట్లు, 2 నుండి 3 ఎంపీ సీట్లు జనసేనకు కేటాయించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయ్.రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లి చంద్రబాబును కలిశారు. ఆ తర్వాత మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడారు. చంద్రబాబుతో ప్రత్యేక హోదా విషయంలో మాత్రమే విభేదించానన్నారు పవన్ కల్యాణ్. వ్యక్తిగతంగా ఏనాడూ ఘర్షణ లేదని... 300 కోట్ల స్కామ్ పేరు చెప్పి మాజీ సీఎంకు అవినీతి మరక అంటగడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్‌లో ప్రారంభమైన కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, అది హార్డ్‌వేర్‌ను సరఫరా చేస్తుందని, ఏదైనా తప్పు జరిగితే ఆ సంబంధిత వ్యక్తులను విచారించాలని అన్నారు. సైబరాబాద్ వంటి సిటీని నిర్మించిన వ్యక్తిని ఇలాంటి కేసులో ఇరికించడం బాధాకరమన్న పవన్, ఈడీ విచారించాల్సిన ఇలాంటి కేసులను రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోకి తీసుకుందని మండిపడ్డారు.టీడీపీ-జనసేన పొత్తుపై స్పందించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, చంద్రబాబు భేటీ తరువాత పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. ఇంత కాలం ప్రజల్లో అభిమానులు ఉన్న అనుమానాలు సందేహాలు పటాపంచలు అయ్యాయని చెప్పారు. పవన్ ప్రకటన వైసీపీకీ చరమగీతం పలకడానికి నాందిగా అభివర్ణించారు. జనసేన, తెలుగుదేశం పార్టీలు కలయికతో 160 సీట్లు వస్తాయని నమ్మకం ఉందన్నారు. జనసేన కలయికతో టీడీపీ మరింత బలం పెరుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగుదేశం, జనసేన పార్టీ పొత్తు పెట్టుకుంటే 130 స్థానాల్లో గెలుపొందడం ఖాయమన్నారు మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు. చంద్రబాబు అరెస్ట్‌తో టీడీపీకి సానుభూతి పెరిగిందే తప్ప ఒరిగిందేమీ లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ 88 సీట్లలో గెలుపొందడం ఖాయమన్నారు.

## రెండు పార్టీల ఓట్లతో గెలుపుపై ధీమా

రాజమండ్రి, సెప్టెంబర్ 16, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక మార్పు చోటు చేసుకుంది. టీడీపీతో కలిసి వెళ్తున్న జనసేనాని ప్రకటించారు. ప్రకటించిన సందర్భం కూడా సరిగ్గా సరిపోయింది. తాము ఎందుకు కలవాల్సి వచ్చిందో ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన అవసరం లేకుండా పోయింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్ని ఎదుర్కోవడానికి కలుస్తున్నామని చేతల ద్వారానే చెప్పారు. ఇక యుద్ధమేనన్నారు. పొత్తుల ప్రకటనతో ఏపీలో రాజకీయ సమీకరణాలు ఒక్క సారిగా మారిపోయినట్లుగా కనిపిస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది. రెండు పార్టీల మధ్య పొత్తులు ఏర్పడినప్పుడు రెండు పార్టీల సానుభూతిపరుల ఓట్లు ట్రాన్స్ ఫర్ అవుతాయా అన్న సందేహం ఉంటుంది. ఎందుకంటే.. ఓ పార్టీ అంటే మరో పార్టీ సానుభూతిపరుడికి ఇష్టం ఉండకపోవచ్చు. ఇతర కారణాలు ఉండవచ్చు. కానీ పవన్ కళ్యాణ్ పట్ల వైసీపీ నేతలు వ్యవహరించిన విధానం, ఆయన సామాజికవర్గాన్ని టార్గెట్ చేసుకున్న వైనం చూస్తే.. నిఖార్సైన జనసేన సానుభూతిపరులు ఎవరూ పొత్తులను కాదని ఇతర పార్టీలకు ఓటు వేసే అవకాశం ఉండదని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో టీడీపీకి కూడా. ఖచ్చితంగా గెలిచి తీరాల్సిన ఎన్నికల్లో కూటమిని గెలిపించుకోవడానికే ప్రాధాన్యం ఇస్తారు కానీ.. సొంత అభిప్రాయాలకు కాదని చెబుతూంటారు. ఈ విషయంలో వైఎస్ఆర్‌సీపీ నేతల వైఖరి రెండు పార్టీలకు కలిసి వచ్చిందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. పవన్ కళ్యాణ్ బలంగా ఉన్న స్థానాల్లోనే పోటీ చేస్తామని కొంత కాలంగా చెబుతున్నారు. ఈ కారణంగానే ఆయన తన వారాహి యాత్రను కూడా జనసేన పార్టీ బలంగా ఉందనుకున్న ప్రాంతాల్లోనే తిప్పుతున్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు రెండు వైపుల నుంచి యాత్రలు చేశారు. లోకేష్ పాదయాత్ర.. చంద్రబాబు టూర్లు అన్నీ కలిసి ఎటు వైపు చూసినా టీడీపీ అన్న వాతావరణం కల్పించాయి. పవన్ యాత్రకు సైతం జనం పోటెత్తడంతో ప్రభుత్వ వ్యతిరేకత ఊహించనంతగా ఉందని.. కలిసి పోటీ చేస్తే తిరుగులేని విజయం వస్తుందన్న అభిప్రాయానికి ఆయా పార్టీలు వచ్చాయి. ఈ క్రమంలో సీట్ల సర్దుబాటు విషయంలోనూ.. బలమైన నేతలు.. బలమైన నియోజకవర్గాల సమీకరణాలు చూసుకుని ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. మనది మెజార్టీ ప్రజాస్వామ్యం. ఏ ప్రభుత్వమైనా ఐదేళ్లు అధికారంలో ఉంటే వ్యతిరేకత వస్తుంది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంపై అనేక వర్గాల్లో అసంతృప్తి ఉందని చెబుతున్నారు. ఉద్యోగ వర్గాలను పూర్తిగా దూరం చేసుకున్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో యువత కూడా దూరమయ్యారని అంటున్నారు. జాబ్ క్యాలెండ్ పేరుతో మోసం చేశారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇక అభివృద్ధి, రోడ్ల విషయంలో చాలా కంప్లైంట్లు ఉన్నాయి. సొంత పార్టీ క్యాడర్ కూడా తమకు ప్రాధాన్యత లేదని .. ఖర్చులు పెట్టుకున్నా బిల్లులు రాలేదన్న అసంతృప్తిలో ఉన్నారు. మద్యం ధరలు పెంచినందున మద్యం తాగే వారిలో అసంతృప్తీ ఎక్కువగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఓ వైపు చాలా వర్గాలు అసంతృప్తిగా ఉన్నాయని జరుగుతూండగా... ఈ అసంతృప్తి ఓట్లన్నీ కన్సాలిడేట్ అయ్యేలా టీడీపీ, జనసేన పొత్తులు పెట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇది ఏపీ రాజకీయాల్లో గేమ్ ఛేంజర్ అవుతుందని భావిస్తున్నరు.

## భారీగా పెరిగిన పూల ధరలు

విజయవాడ, సెప్టెంబర్ 16, వినాయక చవితి సందర్భంగా ప్రస్తుతం ఎక్కడ చూసినా.. నూతన పండుగ శోభ కనిపిస్తుంది. నగరాల్లోనే కాకుండా పల్లె ప్రాంతాల్లో కూడా అత్యధికంగా వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండపాలను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పలు చోట్ల గణనాధుని విగ్రహాలను కొనుగోలు చేసిన కమిటీ సభ్యులు వాటిని మండపాలకు తరలించే పనుల్లో నిమగ్నమయ్యారు. వినాయక చవితి రాక ముందే తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా పండుగ శోభ సంతరించుకుంది. వినాయక చవితి పండగ నేపథ్యంలో మార్కెట్లో వ్యాపారాలు స్పీడ్ అందుకున్నాయి. ఇదే సమయంలో పూజల కోసం ఉపయోగించే పూల అమ్మకాలు కూడా జోరుగా



సాగుతున్నాయి. విజయవాడ కాళేశ్వరావు మార్కెట్ లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పూల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మొన్నటి వరకు శ్రావణ మాసం కావడంతో .. ఆత్యధికంగా వివాహాది శుభకార్యాలు జరిగాయి.. ఈ నేపథ్యంలో పూల వ్యాపారం బాగానే సాగింది.. వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఆ సమయం ఇప్పుడు ఇలా ముంగిసిందో లేదో.. వినాయక చవితి పండుగ రానుండటంతో పూలకు మళ్లీ భారీ డిమాండ్ ఏర్పడింది. మరో వైపు గణేష్ మండపాలను ప్రత్యేకంగా పూలతో అలంకరించేందుకు మండపాల కమిటీ సభ్యులు పూల వ్యాపారులకు అడ్వాన్సు కూడా చెల్లిస్తున్నారని చెబుతున్నారు..అంతే కాదు, వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తమకు తగిన కూలి సైతం అందుతుందని.. రోజుకు 500 రూపాయల నుండి 1000 రూపాయలు వరకు సంపాదిస్తున్నామని పూల వ్యాపారులు చెప్తున్నారు. వరుస పండగలు వస్తుండటంతో తమ వ్యాపారాలు బాగున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. పండుగ రాక మునుపే వ్యాపారాలు ఊపందుకోవడంతో విజయవాడలోని పలువురు పూల వ్యాపారులు అర్డర్‌లు బుక్ చేస్తున్నారు.. పెద్ద పూల దండల నుంచి చిన్న చిన్న దండల వరకు కొనుగోలు అయ్యే అవకాశాలు అధికమైన నేపథ్యంలో తాము బెంగుళూరు, హైదరాబాదు నుండి పూలను దిగుమతి చేసుకున్నట్లుగా కొందరు పూల వ్యాపారులు తెలిపారు.

# కమలం వ్యూహాత్మక మౌనం




గుంటూరు, సెప్టెంబర్ 16, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై బీజేపీ వైఖరి ఇప్పుడు ఏపీలో చర్చనీయాంశంగా మారింది. బీజేపీ మనసులో ఏముందనేది ఎవరికి అంతు చిక్కడం లేదు. ఆ పార్టీ తరపున మాట్లాడిన మాటల్లో అంతరార్థాన్ని వెదుకుతున్నారు.టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్టై వారం సమీపిస్తోంది. ఒకప్పటి ఎన్డీఏ కూటమి కన్వీనర్, కేంద్ర రాజకీయాలను ఒంటి చేత్తో నడిపించిన చంద్రబాబు ఇప్పుడు రాజమండ్రి సెంట్రల్ జైల్లో బందీగా మారిపోయాడు. పాత మిత్రుడు పీకల్లోతు కష్టాల్లో ఉంటే బీజేపీ పెద్దగా పట్టించుకున్నట్టు కనిపించడం లేదు. ఆ పార్టీ తరపున ముఖ్య నాయకులెవరు స్పందించలేదు. చంద్రబాబుతో పరిచయం ఉన్న తెలుగు రాష్ట్రాల బీజేపీ నాయకులే తమ అభిప్రాయాలు చెప్పారు.చంద్రబాబును నంద్యాలలో అరెస్ట్ చేసిన వెంటనే బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి రియాక్ట్ అయ్యారు. బాబును అరెస్ట్ చేయడాన్ని తప్పు పట్టారు. ఆ తర్వాత ఏమైందో కానీ ఆమె సైలెంట్ అయ్యారు. చంద్రబాబును రిమాండ్ విధించడాన్ని తప్పు పడుతూ టీడీపీ సోమవారం బంద్‌కు పిలుపునివ్వడంతో జనసేన, సిపిఐలు దానికి మద్దతు ప్రకటించాయి. అదే సమయంలో పురందేశ్వరి కూడా మద్దతిస్తున్నట్లు ఓ లేఖ సర్క్యులేట్ అయ్యింది. అది ఫేక్ అంటూ ఆమె వివరణ ఇచ్చారు. టీడీపీ బంద్‌తో తమకు సంబంధం లేదని ప్రకటించారు.చంద్రబాబు అరెస్ట్ తర్వాత జాతీయ స్థాయిలో నాయకుల నుంచి పెద్దగా రియాక్షన్ రాలేదు. అటు ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలతో పాటు ఇటు ఇండియా కూటమి నుంచి కూడా ఎవరు రియాక్ట్ కాలేదు. చంద్రబాబు జైలుకెళ్లిన రెండు రోజు తర్వాత పలు ప్రయత్నాల తర్వాత ఇతర ప్రాంతీయ పార్టీలు స్పందించాయి.బీజేపీ తరఫున ఆ పార్టీ జాతీయ నాయకుడు, ఎంపీ లక్ష్మణ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానాన్ని తప్పు పట్టారు. బీజేపీ నేతలు చంద్రబాబు వంటి సీనియర్ నాయకుడి విషయంలో సరైన విధానాలను పాటించి ఉండాల్సిందని పేర్కొన్నారు. మరోవైపు బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారంటూ ఎంపీ సిఎం రమేష్ చెప్పారు. చంద్రబాబు అరెస్ట్ విషయంలో బీజేపీ పాత్ర లేదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.చంద్రబాబు నాయుడు విషయంలో ఏపీ సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రదర్శించిన దూకుడు వెనుక బీజేపీ ప్రమేయం ఉందనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. బీజేపీ అండ లేకుండా జగన్మోహన్ రెడ్డి అంత ధైర్యం చేయరని టీడీపీ నాయకుడు అయ్యన్నపాత్రుడితో పాటు పలువురు నాయకులు సందేహాలు వ్యక్తం చేశారు. ఇప్పుడు వారం రోజులుగా చంద్రబాబును నిర్బంధించి, రిమాండ్‌లో ఉంచినా రాజకీయంగా ఎలాంటి కదలిక లేదు. పక్కా వ్యూహంతోనే ఈ పరిణామాలన్నీ జరుగుతున్నాయని టీడీపీ కూడా అనుమానిస్తోంది.చంద్రబాబు అరెస్ట్ వ్యవహారంలో బీజేపీని నిందిస్తే అసలుకే ఎసరు వస్తుందనే భయం ఆ పార్టీలో ఉంది. 2019 ఎన్నికల తర్వాత బీజేపీకి దగ్గరయ్యేందుకు టీడీపీ చాలా ప్రయత్నాలు చేసింది. 2019 ఎన్నికలకు ముందు బీజేపీతో తెగదెంపులు చేసుకుని కాంగ్రెస్‌కు దగ్గరైంది. దానిని కూడా ఆయన కొనసాగించలేదు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు మొదలుకుని, మమత బెనర్జీ వ్యవహారం, ఢిల్లీపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం, మణిపూర్ అల్లర్లు, ఎన్సీపీలో చీలిక, శివసేన అంశం సహా దేశాన్ని ప్రభావితం చేసే ఎలాంటి అంశాల్లో స్పందించకుండా మౌనంగా ఉండి పోయారు. సైద్ధాంతికంగా అయా సందర్భాలకు అనుగుణంగా బాబు వైఖరి వెల్లడించి ఉంటే ఏదొక పక్షం ఆయనకు అండగా నిలిచేది.

# పవన్ ఉంగరాలపై చర్చోప చర్చలు

రాజమండ్రి, సెప్టెంబర్ 16, పవన్ కల్యాణ్.. జనసేన అధినేత.. పవర్ స్టార్.. సినిమా హీరోగానే కాదు.. రాజకీయంగానూ తన సత్తా చాటుతున్నారు. పవన్ కల్యాణ్ లో మరో కోణం అది. అదే ఆధ్యాత్మికం.. దేవుడిపై నమ్మకం.. పూజలు, హోమాలు. ఇవన్నీ తరచుగా చేస్తూనే ఉంటారు. పవన్ కల్యాణ్ చేతికి ఇప్పుడు కొత్తగా రెండు ఉంగరాలు కనిపిస్తున్నాయి. ఈ ఉంగరాల విషయమే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో.. సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశం అయ్యాయి. ముఖ్యంగా రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును కలిసి వచ్చిన తర్వాత.. మీడియాతో మాట్లాడుతున్న సమయంలో పవన్ కల్యాణ్ చేతికి ఉన్న ఉంగరాలు బాగా హైలెట్ అయ్యాయి. ఇంతకీ పవన్ కల్యాణ్ ధరించిన రెండు ఉంగరాలు ఏంటీ అంటారా.. ఒకటి నాగ బంధం, మరొకటి కూర్మావతారం.. ఈ రెండు బంగారు ఉంగరాలు.. చాలా పెద్ద సైజులో.. కుడి చేతి వేళ్లకు ధరించి ఉండటంతో.. ఆ ఉంగరాలు ధరిస్తే వచ్చే లాభం ఏంటీ.. ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది అనేది చర్చనీయాంశం అయ్యింది. నాగపాము ఆకారంలో ఉండే నాగ బంధం ఉంగరం వల్ల అపమృత్యు దోషాలు ఏమైనా ఉంటే తొలగిపోతాయి. అనుకోని విపత్తులు, గండాల నుంచి రక్షిస్తుంది. అలాగే ఎలాంటి దుష్ట శక్తులు మనపై పడకుండా ఈ ఉంగరం కాపాడుతుందని పురాణాలు చెబుతున్నాయి. అదే విధంగా రాహు కేతు దోషాలు, నరదిష్టి దోషాల నుంచి విముక్తి లభిస్తుందని చెబుతున్నారు పండితులు. ఎవరంటే వాళ్లు నాగ బంధం ఉంగరాలు ధరించకూడదని.. జ్యోతిష్యం ఆధారంగానే ధరించాల్సి ఉంటుందని పండితులు స్పష్టం చేస్తున్నారు. కూర్మావతారం (తాబేలు) ఉంగరం ధరించటం వల్ల అధికార, ధన యోగం సిద్ధిస్తుందనేది విశ్వాసం. అధికార యోగం రావాలంటే దైవబలం కావాలని ఆకాంక్షించే వారు.. ఇలాంటి కూర్మావతారం.. (తాబేలు) ఉంగరాలు ధరిస్తారని జ్యోతిష్య శాస్త్రం చెబుతుంది.ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఈ రెండు ఉంగరాలు.. అది కూడా పెద్ద సైజులో ధరించటం చూస్తుంటే.. ఆయన అధికార యోగం కోరుకుంటున్నారనే అనుకోవచ్చు అంటున్నారు పండితులు. చూడాలి భవిష్యత్ ఈ ఉంగరాలు.. పవన్ కల్యాణ్ కు అధికారం యోగం తీసుకొస్తాయో లేదో...

## 17 వ రోజు కొనసాగుతున్న ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు



కర్నూలు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 విభారె న్యూస్.పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏ పి ఎస్ పి 2 వ బెటాలియన్ లో 17 వ రోజు దేహదారుడ్య పరీక్షలు కొనసాగుతున్నాయి.ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్ , కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్ పర్యవేక్షిస్తున్నారు.ఈ రోజు 800 మంది అభ్యర్డులకు గాను ఇప్పటివరకు 810 మంది అభ్యర్డులు హాజరయ్యారు.వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు,ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు,100 మీటర్ల పరుగు,లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## భాష్యం పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు.



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 16 విభారె న్యూస్.పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శనివారము ప్రిన్సిపాల్ మాచానికవిత ఆధ్వర్యంలో ముందస్తు వినాయక చవితి వేడుకలు జరుపుకున్నారు.పిల్లలు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలకు పూజలు జరిపి జరిపించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్మాచానికవిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని ప్రతిష్టించుకోవాలని తెలిపారు.మట్టి వినాయకులు ఏర్పాటుచేసుకోవడంవల్లవాతావరణకాలుష్యం నివారించవచ్చును చెప్పారు.మట్టి వినాయకులు విగ్రహాలను తయారుచేసిన విద్యార్థినివిద్యార్థులనుప్రిన్సిపాల్అభినందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

### ఆటోల భారీ ర్యాలీ నిర్వహించినఆటో కార్మికుల సంఘం

కర్నూలు, సెప్టెంబర్ 16 విభారె న్యూస్ :ఏ.ఐ.ఆర్టి .డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర వర్క్ షాప్ సందర్భంగా ఆటో వర్కర్ యూనియన్, మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక బళ్లారి చౌరస్తా నుండి కొత్త బస్టాండు బంగారుపేట మౌర్య ఇన్ ,రాజ్ విహార్ సెంటర్, పాత కంట్రోల్ రూమ్, మీదుగా ఎస్టీ బీసీ కాలేజీ గ్రౌండ్ చేరుకొని అక్కడ బహిరంగ సభను నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఏఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ట్రాన్స్పోర్ట్ రంగం పూర్తి సంక్షేమంలో కూరుకుపోయిందని విమర్శించారు భారతదేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువమంది బతుకుతున్న రంగం ఆటోమొబైల్ రంగమని ఈ రంగాన్ని పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు అప్పగించడానికి కుట్ర జరుగుతుందని విమర్శించారు చలానాల పేరుతో ఆటో కార్మికులను తీవ్రంగా హింసిస్తున్నారని అన్నారు ప్రభుత్వము ఆటో కార్మికులపై చేస్తున్న ధమనకాండ కు వ్యతిరేకంగా ట్రాన్స్పోర్ట్ రంగా కార్మికుల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సుందరయ్య అయ్యప్ప రెడ్డి ఆటో యూనియన్ రాష్ట్ర నాయకుడు శివాజీ ఏఐఆర్టీ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు తదితరులు ప్రసంగించారు.



## క్లాప్ డ్రైవర్లు 3వ.రోజు ఆకలి పోరాటం,జీతాలు ఇవ్వకుంటే ఎలా బ్రతికేది,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు.







కర్నూలు, సెప్టెంబర్ 16 విభారె న్యూస్ : స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ క్లాప్ డ్రైవర్లు 3వ.రోజు ఉద్యమానికి క్లాప్ డ్రైవర్స్ నాయకులు ఇస్మాయిల్ అధ్యక్షతన పున్నమి గెస్ట్ హౌస్ వెనకాల క్లాప్ ఆటోలు నిలబడు స్థలం నుండి క్లాప్ డ్రైవర్ లందరూ ఆర్ఎస్ రోడ్డు, ఎస్ బి ఐ సర్కిల్ మీదుగా ర్యాలీగా వచ్చి కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు,సిఐటియు ఓల్డ్ సిటీ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు(విజయ్) ,సిఐటియు న్యూ సిటీ అధ్యక్షులు ఆర్ .నరసింహులు మాట్లాడుతూ కష్టపడి పని చేస్తున్నటు వంటి క్లాప్ డ్రైవర్లకు 4 నెలల నుండి 8 నెలల వరకు జీతాలు లేకపోవడం బాధాకరమన్నారు, రెడ్డి ఏజెన్సీ వారు పెండింగ్ జీతాలు ఇవ్వక పోగా అలాగే ప్రభుత్వంతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం డ్రైవర్లకు ?18500/- ఈఎస్ఐ, పీఎఫ్,వీక్లీ ఆఫ్ లు, పని భద్రత కల్పించాలని ఉన్నవీటిని అమలు చేయకుండా 2 సంవత్సర కాలం నుండి క్లాప్ డ్రైవర్ల జీవితంలో కట్ చేస్తున్నారు కానీ వారి అకౌంట్లో వేయడం లేదని తెలిపారు, కార్మికులకు వీక్లీ ఆఫ్ అగ్రిమెంటులో ఇవ్వాలని ఉన్న ప్రభుత్వ సంస్థల లోనే అమలు చేయక పోవడం బాధాకరమన్నారు,వీటి కోసం ఉద్యమిస్తున్న కార్మికులపై రెడ్డి ఏజెన్సీ వారు పెండింగ్ జీతాలు అగ్రిమెంట్ అమలు చేయకపోగా పనిచేయాలని వేధిస్తున్నారు,మా కడుపులుకోట్టి వైసీపీ ప్రభుత్వ పెద్దలు వారు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పొట్టలు నింపుకుంటున్నారు,క్లాప్ ఆటో కార్మికులకు జీతాలు ఇప్పించకుండ వారి కుటుంబాలను ఉపవాసం ఉంచడం, వైసీపీ ప్రభుత్వానికి, మునిసిపల్ అధికారులకు మానవత్వం లేదని నిరూపించుకున్నారని వారు విమర్శించారు, ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వ పెద్దలు, మున్సిపల్ కమీషనర్ జోక్యం చేసుకొని క్లాప్ డ్రైవర్స్ కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించి వారి కుటుంబాలు ఆకలి బాధతో అలమటించకుండా ఆదుకోవాలని అలాగే ఈఎస్ఐ,పిఎఫ్,వీక్లీ ఆఫ్ ఇతర సమస్యలు పరిష్కరించాలని అప్పటివరకు డ్రైవర్లు ఉద్యమిస్తూనే ఉంటారని, ఈ నెల19 లోగా సమస్యలు పరిష్కారం కాకపోతే 20 తేది నుండి క్లాప్ ఆటోలు బంద్ చేసి సమ్మె చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన -- బి.రామ్మోహన్ రెడ్డి

పెద్దకడుబూరు సెప్టెంబరు 16: ‌ ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం :-- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ సిపి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు కర్నూలు జిల్లా వైసిపి మండల అధ్యక్షులను నియమించడం జరిగింది.అందులో భాగంగా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండలం వైసిపి అధ్యక్షులుగా నన్ను(రామ్మోహన్ రెడ్డి) ని నియమించి నందుకు ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి మరియు టిటిడి ట్రస్ట్ బోర్డు మెంబెర్ వై సీతారామి రెడ్డి మా ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి, యువ నాయకులు వై ప్రదీప్ రెడ్డి, వై ధరణి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆలాగే మా మండలంలోని వైసిపి నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను. నా మీద నమ్మకం ఉంచి నన్ను మరల వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ గా నియమించినందుకు నేను మండలంలో నా వంతుగా నేను వైఎస్ఆర్ సిపి పార్టీకి ఋణపడి కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. అలాగే మండల ప్రజలకు ఎల్లపుడు అండగా ఉండి వారి సమస్యలను తీర్చే దిశగా అడుగులు వేస్తానని తెలుపుతున్నాను. రాబోవు 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మరియు ఎమ్మెల్యేగా బాల నాగిరెడ్డి



## గుండ్లకొండ దగ్గర హంద్రీనీవా కు స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు సాగునీరు ఇవ్వాలి, పంట కాలవలు నిర్మించాలి డీఆర్ఓ,హంద్రీనీవా యస్ఈ కు వినతిపత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు



కర్నూలు, సెప్టెంబర్ 16 విభారె న్యూస్ :హంద్రనీవా కు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు సాగు నీరు ఇవ్వాలని అదేవిధంగా మండలంలోని చెరువుల న్నిటిని హంద్రీ నీవా నీటి తో నింపాలని పంట కాలువ నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ అధ్యక్షులు బి వీర శేఖర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి లు డిమాండ్ చేశారుశనివారం నాడు కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ నందు స్థానిక డిఆర్ఓ కు మరియు హంద్రీనీవా సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ (ఎస్ ఈ ) లను రైతుల తో కలిసి వారు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ కరువు, ఈ ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు అందించేందుకు హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణం చేపట్టారని,హంద్రీనీవా కాలువ ద్వారా వెనకబడిన కర్నూలు జిల్లాకు 82,000 ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆయకట్టును నిర్దేశించిందని,అందులో బాగా వెనుకబడిన, మరే ఇతర సాగునీటి వనరులు లేని దేవనకొండ మండలంలో 42,000 ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు రూపకల్పన చేశారు. హంద్రీనీవా మొదటి ఫేజ్ లో కర్నూలు జిల్లా ఉందిని , పందికోన రిజర్వాయర్ నిర్మాణం చేయడం, రిజర్వాయర్ నుండి ప్రధాన కాలువలు పూర్తి చేశారు తప్ప పంట కాలువలు నిర్మాణం చేపట్టలేదని ,అందువలన నిర్దేశిత లక్ష్యం నెరవేరలేదు. కనుక హంద్రీనీవా క్రింద కర్నూలు జిల్లాలో దేవనకొండ, పత్తికొండ, ఆస్పరి తదితర మండలాలలో పంట కాలువల నిర్మాణం తక్షణం చేపట్టాలని, అందుకు అవసరమైన నిధులు కేటాయించి నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలని, నిత్యం కరువు కాటకల గురవుతున్నాయి ప్రాంతాన్ని కరవురహితంగా చేయడానికి అవకాశం ఉన్న నేపథ్యంలో హంద్రీ నీవా ద్వారా మండలంలోని ఎక్కువ గ్రామాలకు సాగునీటి ఉపయోగించుకునేందుకు ప్రభుత్వం వైపు నుండి చొరవ చూపాలని డిమాండ్ చేశారు అదేవిధంగా హంద్రీనీవా ప్రధాన కాలువకు దేవనకొండ మండలంలో గుండ్ల కొండ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి గ్రావిటీ ద్వారా గుండ్లకొండ నుండి కోట కొండ వరకు గుండ్ల కొండ, గుడిమిరాళ్ల, బంటు పల్లి, చెలిమి చెలిమిల, బేతపల్లి, బండపల్లి, వెంకటాపురం, పల్లె దొడ్డి, మాచాపురం వంటి 12 గ్రామాలలో 20,000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉందని ,ఈ ప్రతిపాదన ఇరిగేషన్ శాఖ ముందు, ప్రభుత్వం ముందు పెండింగులో వుందనిఅదేవిధంగా దేవనకొండ మండలంలోని హంద్రీనీవా కాలువ పనులు పాలకుర్తి నుండి తెర్నేకల్ వరకు అదేవిధంగా కప్పట్రాళ్ల దగ్గర హంద్రీ నీవా కాలువ పనులు పెండింగ్లో ఉన్నాయనీ గత కాంట్రాక్టర్ రాయి పడిందని నెపంతో పాలకుర్తి- తెర్నేకల్ గ్రామాల మధ్య కాలువ ను రెండు కిలోమీటర్ల మేర పెండింగ్లో పెట్టారని వెంటనే కాల్వ తవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు, అదేవిధంగా మండలంలోని ఉన్నటువంటి చెరువులనన్నిటిని నింపాలని వారు కోరారు వెనకబడిన, నిత్యం కరువుకు గురవుతున్న కర్నూలు జిల్లా పంటపొలాలకు సాగునీరు అందించేందుకు తక్షణం అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు తిప్పన్న,మొట్టే ఆంజనేయులు, మాదాల మార్కండేయులు, మోదిన్ సాబ్, జయ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానంను పునరుద్ధరణ చేయాలి - ఏ ఐ పి టి ఎఫ్


కర్నూలు సెప్టెంబర్ 16 విభారె న్యూస్.సెప్టెంబర్ 5 నుండి అక్టోబర్ 5 వరకుఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ (ఏఐపిటిఎఫ్) ఆధ్వర్యంలో భారత యాత్ర నాలుగు వేర్వేరు ప్రాంతాల యందు జరుగుతూ ఉంది. సెప్టెంబరు 5 వ తేది జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రారంభమైన ఈ యాత్రలు అక్టోబరు 5 వ తేది అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజు ఢిల్లీ యందు ముగుస్తుంది.ఆరోజు భారత రాష్ట్రపతి కి,ప్రధాన మంత్రికి, హోం మంత్రి కి వినతి పత్రం సమర్పణ చేయటం జరుగతుంది.ఈ యాత్ర 4 ప్రధాన డిమాండ్లతో కొనసాగుతోంది. ఒకటో డిమాండ్ సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ పునరుద్ధరించడం,రెండో డిమాండ్ ఒకే పనికి ఒకే జీతం దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ టీచర్స్ తో సమానంగా టీచర్లందరికీ ఒకే విధంగా ఇవ్వాలి. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఔఇఖ )లోని లోపాలను సవరణ చేయాలి. నాలుగవ డిమాండ్ కాంట్రాక్టు టీచర్లను రెగ్యులర్ చేయాలి అని నాలుగు ప్రధాన డిమాండ్లతో ఈ యాత్రలు జరుగుతున్నవి .అందులో కన్యాకుమారి నుండి ప్రారంభమైన యాత్ర తమిళనాడు, కేరళ , పాండిచ్చేరి రాష్ట్రాల ద్వార ఆంధ్ర లో చిత్తూరు మరియు అనంతపురం జిల్లా తరువాత 12 వ రోజు కర్నూలు జిల్లా లోకి వచ్చింది ఆంధ్ర లో వున్న ప్రత్యేక పరిస్థితుల వలన పోలీసు ఆంక్షల మూలాన కర్నూలు నందు టీజీవి కళాక్షేత్రంలో ఏఐపిటిఎఫ్ నాయకులు అప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు గారి నాయకత్వంలో విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగినది.. ఈ సమావేశంలో ఏఐపిటిఎఫ్ జాతీయ కోశాధికారి హరి గోవిందన్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గురికర్, ఢిల్లీ రాష్ట ప్రధాకార్యదర్శి నవీన్ కుమార్, జాతీయ మహిళా నాయకురాలు సీమా మాథుర్, రమాదేవి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు మునగాల మధుసూదన రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సేవాలాల్ నాయక్ మరియు ఆప్టా సహా అధ్యక్షులు మధుసూదన రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి లక్ష్మన్న నంద్యాల జిల్లా నాయకులు మహమ్మద్ రఫీ, మహబూబ్ బాషా పాల్గొనడం జరిగినది.సమావేశం అనంతరం కర్నూలు నగర వీధుల గుండా రాజవిహార్, ప్రకాష్ నగర్ మీదుగా తెలంగాణ రాష్ట్రం లోకి భారత యాత్ర వెళ్ళినది.






## వ్యవసాయ మార్కెట్ లో కూలీ పనులు చేస్తూ గుండె పోటు తో మరణించిన యన్ కృష్ణ వేణమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించినశ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి నిర్మల

కర్నూలు,సెప్టెంబర్16విభారె న్యూస్ :ముజఫర్ నగర్ లో నివాసం ఉంటూ మార్కెట్ యార్డ్ లో చాటకూలీగా పనిచేస్తున్న ఎన్ కృష్ణవేణమ్మ శుక్రవారం యదావిధిగా పనికి వెళ్లి పనిచేస్తుండగానే గుండెపోటుకు గురయై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు విషయం తెలుసుకున్న శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి నిర్మల సిఐటియు నగర నాయకులు టి రాముడు కె సుధాకరప్ప యం దావీదు ముజఫర్ నగర్ లో వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు అనంతరం పి నిర్మల టి రాముడు మాట్లాడుతూ తన కుటుంబం కోసం మార్కెట్ యార్డ్ లో చాట కూలీగా పనిచేస్తూ గుండెపోటుకు గురై మరణించడం బాధాకరమని వారు తెలిపారు మార్కెట్ యార్డ్ లో కార్మికుల రక్షణ కోసం యాజమాన్యం ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని వారు తెలిపారు మరణించిన కృష్ణ వేణి కుటుంబాన్ని ఆదుకోవా లని తెలిపారు మట్టి ఖర్చులకు గాను మార్కెట్ యార్డ్ వారు ఇచ్చిన 20 వేల రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190